పుట్టపర్తిలో ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న కార్మికులు

స్పందించకుంటే సమ్మె ఉధృతం

◆ తాగునీటి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి
◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్
◆ కొనసాగిన శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ హెచ్చరించారు. పుట్టపర్తిలో కార్మికులు చేపట్టిన రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమానికి రాంభూపాల్ ముఖ్యఅతిథిగా హాజరైన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. నీటి సరఫరా లేకుంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని అన్నారు. ఇది గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కార్మికులు గడ్డి, ఆకులు తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసన దీక్షకు మున్సిపాలిటీ కార్మికులు, ఆర్టీసీ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : శ్రీరామిరెడ్డి, శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులకు ప్రభుత్వం వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికులు శుక్రవారం సమ్మెను కొనసాగించారు. వారికి సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు 6 నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. కార్మికుల సమ్మెకు బోరంపల్లి సర్పంచి సోమశేఖర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి వన్నూరప్ప, జిల్లా ట్రెజరర్ వన్నూరుస్వామి, డివిజన్ అధ్యక్షుడు నరేష్, రమేష్, ప్రభాకర్, భవిత్ పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో శ్రీరామిరెడ్డి కార్మికుల నిరవధిక సమ్మెను కొనసాగించారు. శిబిరాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, స్కీం వర్కర్స్ యూనియన్ నాయకులు సంజయ్, అశోక్, మంజు, అంజి, రాజశేఖర్, ప్రకాష్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శకుంతల, రమాదేవి, తదితరులు సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు.

బ్రహ్మసముద్రం : సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయడమే కార్మికుల ధ్యేయమని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సంఘం జిల్లా ట్రెజరర్ వన్నూరుస్వామి తెలిపారు. కళ్యాణదుర్గం కార్యాలయం ముందు శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరంలో మండల నాయకులు 12 మంది పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు రమేష్, తిప్పేస్వామి, హనుమంతరెడ్డి, తిప్పేస్వామి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయకుడు..!

◆ జిల్లా అంతటా పండుగ సందడి ◆ బొజ్జగణపయ్యకు దండిగా నీళ్లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వాడవాడలా వినాయకుడు వెలిశాడు. నగరాలు..పట్టణాల్లోనే కాదు... పల్లె వాడల్లోనూ వినాయకుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా వినాయక చవిత ఉత్సవ సంబరం నెలకొంది.

శనివారం ఉదయం పండుగ కావడంతో రెండు రోజుల ముందు నుంచే ప్రతి వీధిలోనూ వినాయ మంటపాల ఏర్పాటు, డెకరేషన్ల పనుల్లో యువత మునిగి ఉన్నారు. విగ్రహాలను కొనుగోళ్లుగా జోరుగా సాగాయి. పెద్దపెద్ద విగ్రహాలను ట్రాక్టర్లలోనూ, మిని లారీల్లోనూ ఆయా ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో యువత కేరింతలతో తీసుకెళ్లారు. ప్రతి వీధిల్లోనూ మంటపాల ఏర్పాటుతోపాటు వాటికి విద్యుత్ దీపాలు, డీజెలతో అలంకరణలు చేపట్టారు.

వీధుల్లోనే సందడి...ఇళ్లలో మొక్కుబడి పండుగే...

వీధుల్లో అంతటా పండుగ సందడి కనిపిస్తున్నా... ఇళ్లలో మాత్రం బొజ్జగణపయ్య బొజ్జనింపలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది వర్షాభావంతో పంటల్లేవు... ఆదాయం లేకపోవడంతో పండుగ చేసుకోలేకపాయారు. ఈ ఏడాది వర్షాలొచ్చినా సకాలంలో వానలు పడలేదు. కీలకమైన జులైనెలలో వర్షాల్లేకపోవడంతో 50 శాతం కూడా పంటలు సాగవలేదు. ఆగస్టు రెండవ వారం తరువాత నుంచి అధికంగా వర్షాలు పడ్డాయి. నీరు దండిగా వచ్చినా అదును దాటడంతో ప్రత్యామ్నాయ పంటలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రైతుకు ఆదాయం వచ్చే అవకాశం లేకపోవడంతో పండుగ మొక్కుబడిగానే ముగించుకునేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు పెరిగిన ఖర్చులు, కలిపి పండుగను ఉన్న కాడికి చేసుకుంటున్నారు. దుకణాల్లో వ్యాపారాలు కూడా తక్కువగానే జరిగాయని వ్యాపారులు వాపోతున్నారు.

డిజెలు...డ్రమ్స్‌కు గిరాకీ

వినాయక చవితి అంటూనే డిజెలు, డ్రమ్స్ గుర్తుకొస్తాయి. జిల్లాలో మూడు రోజులు, ఐదు రోజుల పాటు విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. విగ్రహాలు ఏర్పాటు ఉన్నంత వరకు డిజెలు ఉండాల్సిందేనన్నట్టు ఉంది. అదే విధంగా విగ్రహాల నిమజ్జనం రోజు డ్రమ్స్ మోత మోగుతాయి. అందుకోసం డిజె, డ్రమ్స్ అమ్మె దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. విద్యుత్ అలంకరణల దుకాణాలు కూడా సందడి నెలకొంది.

నగరంలో ట్రాఫిక్ జామ్

వినాయక చవితి విగ్రహాలు తరలింపు, పండుగ కొనుగోళ్ల కోసం వచ్చిన జనాలతో ప్రధాన వీధులు కిటకిటలాడుతున్నాయి. టవర్ సర్కిల్, బళ్లారి బైపాస్, తాడిపత్రి బస్టాండ్ సర్కిల్‌ల్లో ట్రాపిక్ జామ్అయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి.

సత్యవేడు ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి

ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళను అత్యాచారం చేసి, బెదిరింపులకు పాల్పడిన తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను వెంటనే అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా అధ్యక్షురాలు శ్యామల, చంద్రికలు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసినంత మాత్రాన బాధిత మహిళకు న్యాయం జరగదన్నారు. ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నైతిక విలువలు లేని వ్యక్తులను అభ్యర్థులుగా పెట్టే రాజకీయ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళ, తన గెలుపు కోసం పని చేసిన ఆమె మాణప్రాణాలకే రక్షణ లేకపోవడం దిగజారుతున్న రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తోందన్నారు. బాధితురాలు విడుదల చేసిన అసభ్యకరమైన వీడియోలు మీడియాలో ప్రచారం చేయకుండా నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రేపటి నుంచి యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆటల పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు అనంతపురం జిల్లా స్థాయి ఆటల పోటీలను సెప్టెంబర్ 8 తేదీ ఆదివారం నుంచి ప్రారంభిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప తెలియజేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 8వ తేదీన అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో పురుషష్త్రలకు క్రికెట్, వాలీబాల్, అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ విభాగంలో మహిళలు, పురుషులకు, బాస్కెట్ బాల్ పురుషులకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్రో బాల్ టెన్నీకాయిట్, చెస్, క్యారమ్స్ నిర్వహణ తేదీలు తరువాత సెలవు దినాల్లో నిర్వహించే విధంగా తెలియజేస్తామన్నారు. ఆయా వయసులకు సంబంధించి పరుగు పందెం పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు అందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు రమణయ్య, జిల్లా సహాధ్యక్షులు రామప్ప, సరళ, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి ప్రమీల, హనుమంత్ రెడ్డి, రవికుమార్, అర్జున్, అబ్దుల్ వహాబ్, సంజీవ్ కుమార్, రఘురామయ్య, శేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-యల్లనూరు

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జ్వరం, దగ్గు, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యుడు లోకేష్ కుమార్ సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరుశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. తాగునీటిని కాచి వడగట్టుకుని తాగాలన్నారు. ఎక్కువ కాలం నీటిని నిల్వ ఉంచారాదన్నారు. దోమ తెరలు వాడాలని తెలియజేశారు.

వరద బాధితులకు జిల్లా టిడిపి నేతల సేవలు

వదరప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విజయ వాడలో విపత్తులో నిరాశ్రయులైన వరద బాధితులకు జిల్లా టిడిపి నేతలు సేవా కార్యక్రమాల్లో నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, దేవల మురళి, గోపాల్ గౌడ్ ఎస్సీ సెల్ నాయకుడు రామాంజనేయులు విజయవాడ నగరంలో 42 డివిజన్ పరిధిలో పాత పోలీస్ స్టేషన్ హెచ్‌బి.కాలనీ భవానీపురం, కుండల వీధి తదితర ప్రాంతాలలో బాధితులకు ఆహారం బాక్సులు, పాలు, బిస్కెట్ ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు.

రాయదుర్గంలో ఇల్లీగల్ దందాలు

◆ 'కాలవ' కనుసన్నల్లోనే ఐరన్‌ఓర్ అక్రమ రవాణా
◆ మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో టిడిపి గెలిచిన తర్వాత రాయదుర్గం ప్రాంతంలో అన్నీ ఇల్లీగల్ దందాలు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఇటీవల క్రషర్ యజమానులు చేసిన ఆరోపణలపై శుక్రవారం అనంతపురంలో మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. క్రషర్ యజమానులను రెచ్చగొట్టి తనపై ఇలా మాట్లాడించింది ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులేనని ఆయన ధ్వజమెత్తారు. ఎవరితోనో లంచాలు తీసుకునే కర్మ నాకు పట్టలేదన్నారు. రాయదుర్గంలో టిడిపి గెలిచినప్పటి నుంచి ఒక్క వ్యభిచార గహాలు తప్ప అన్ని అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తాను అడ్డుపడుతున్నానని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాల్వపై నిప్పులు చెరిగారు. గత ఐదేళ్లలో ఐరన్ ఎప్పుడూ దొంగతనం చేయలేదని, తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ ఐరన్ ఓర్ అక్రమంగా తరలించుకుని కోట్లు గడిస్తున్నారన్నారని చెప్పారు. దీని వెనుక టిడిపి నాయకులు ఉన్నారని, దీనికి నాయకత్వం వహిస్తున్నది కాలవ శ్రీనివాసులే అన్నారు. ఇక నుంచి ఆయన రాయదుర్గం నియోజకవర్గంలో ఇసుక ఎలా తోలుకుంటారో తాను చూస్తానంటూ సవాల్ విసిరారు. తనపై ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడితే తనకు ఏ పార్టీ అవసరం లేదని కాపు రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

చాగల్లు రిజర్వాయర్ నింపేలా చర్యలు

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

చాగల్లు రిజర్వాయర్‌ను నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపప్పూరు మండల పరిధిలోని చాగల్లు రిజర్వాయర్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఎంత, ఇప్పుడు ఎంత నీరు నిల్వ చేస్తున్నాం.. పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు నీటి నిల్వకు ఉన్న సమస్యలు, ఇన్ఫ్ ఫ్లో ఎంతవుందిజజజ తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాగల్లు రిజర్వాయర్‌లో పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు ఎక్కువ నీటిని నింపగలిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్‌ను 1.5 టీఎంసీల నీటిని విలువచేసే సామర్థ్యంతో నిర్మించగా, ప్రస్తుతం 0.9 టిఎంసిలు మాత్రమే నిల్వ చేస్తుండగా, మిగిలిన 0.6 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు ఉన్న సమస్యలను పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలన చేసి ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. రిజర్వాయర్‌లో ఏవైనా మరమ్మతులు అవసరమైతే వాటిని చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్‌సి ఎస్ఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఈఈ రమణారెడ్డి, తహశీల్దార్ బాలాజీ, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

చాగల్లు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

ప్రజాశక్తి అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అన్ని చర్యలూ తీసుకునేలా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ తరుణ్ కుమార్, మేనేజర్ మురళీకృష్ణ, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ హరి ప్రసాద్, ట్రాఫిక్ సిఐ రఘుప్రసాద్ తదితరులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సమస్యలు, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం, నగరంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర చర్యల గురించి ఆరా తీశారు. కొన్నిచోట్ల రహదారులపై ఆక్రమణలు ఉండటం వల్ల సమస్యలు వస్తున్నాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు రుద్రంపేట, కళ్యాణదుర్గం, బళ్లారి బైపాస్‌లలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నాయని వివరించారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది చర్చించారు. మరోవైపు రోడ్లన్నీ ప్రతి రోజు శుభ్రం చేయడంతో పాటు ప్లాంటేషన్, ఫ్లైఓవర్ పై విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. త్వరలోనే ట్రాఫిక్ సమస్యలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి నాయకుడు గంగారామ్, మున్సిపల్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

క్రమం తప్పకుండా రేషన్

ప్రజలకు క్రమం తప్పకుండా రేషన్ అందించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డీలర్లకు సూచించారు. నగర పరిధిలోని పలు రేషన్ దుకాణాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు నగర్‌లో ఎంపీతో కలిసి మసీదును సందర్శించారు. మసీదు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ముస్లిం, మైనార్టీలు ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రుద్రంపేట పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు భక్తవత్సలం నాయుడు, మాజీ ఎంపిపి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

చంద్రబాబు నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల రిజిస్టర్‌లను పరిశీంచారు. మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. అన్నం ముద్దముద్దగా ఉండటాన్ని గమనించి ఎమ్మెల్యే ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ వారితో మాట్లాడి పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ఆదేశించారు.

పని సర్దుబాటు ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియపై ఉపాధ్యాయుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్నింటినీ పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పని సర్దుబాటులో అనేక సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తేవడం జరిగిందన్నారు. వాటిలో కొన్ని సమస్యలు నేటికి పరిష్కారం కాలేదన్నారు. మండల స్థాయిలో ఎస్‌జిటి టీచర్లకు సంబంధించి సీనియర్ జూనియర్ విషయంలో కొన్ని సమస్యలను విద్యాశాఖ అధికారి దృష్టికి తెచ్చామన్నారు. వీటిని పరిష్కరించకుండా డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయడం చేశారన్నారు. మండల స్థాయిలో జరుగుతున్న పని సర్దుబాటులో కూడా ఉపాధ్యాయులు లేవనెత్తిన సమస్యలను పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. అధికారులు వీటిని పరిశీలించి పని సర్దుబాటులో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, కౌన్సిలర్లు సర్దార్ వలి, వెంకటరమణ, వన్నప్ప, గోరంట్ల శ్రీనివాసులు, తిప్పేస్వామి, బికెఎస్.శ్రీనివాసులు రామ్మూర్తి పాల్గొన్నారు.

గొడవలు సృష్టిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-యల్లనూరు

సమావేశం లో మాట్లాడుతున్న సిఐ

వినాయక చవితి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని, అలా కాకుండా గ్రామాల్లో గొడవలు సష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎవరైనా తోక జాడిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో నీరు ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు పిల్లలను తీసుకెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంపత్, రవీందర్ రెడ్డి బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-గార్లదిన్నె

వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే డెంగీ, మలేరియా, తదితర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఈబి.దేవి ఆదేశించారు. ఆమె శుక్రవారం జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులుతో కలిసి మండలంలోని ఇల్లూరు గ్రామంలో పర్యటించారు. వారు ముందుగా గ్రామంలో రెండు రోజుల క్రితం డెంగీ జ్వరంతో మృతి చెందిన వ్యక్తి కుటుం సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న పారిశుధ్యం పనులు, తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్, డ్రైనేజీల క్లీనింగ్, ఫాగింగ్, అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించుట, తదితర పనుల గురించి ఎంపిడిఒ విజయభాస్కర్‌ను అడిగి తెలుసుకు న్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. విష జ్వరాలతో బాధపడుతున్న వారికి ప్రాథమిక వైద్యశాలలో రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు, ప్రజలకు తెలిపారు. వారి వెంట మండల వైద్యాధికారిణి డాక్టర్ గౌతమి, ఎంపిడిఒ విజయభాస్కర్, ఈఓఆర్‌డి వెంకటలక్ష్మి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ఈ క్రాప్ నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని కేసేపల్లి, నడిమిదొడ్డి గ్రామల్లో శుక్రవారం చేపట్టిన ఈ క్రాప్ నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ తనిఖీ చేశారు. అలాగే పంట సాగు చేసిన రైతులతో పంట స్థితిగతులను, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించారు. ఖరీఫ్ 2024కు సంబంధించి వ్యవసాయ, ఉద్యాన పంటలు వేసిన ప్రతి రైతు కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలన్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతుకూ ఈ క్రాప్‌పై మీద అవగాహన కల్పించాలని రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రాప్ చేయించుకున్న ప్రతి రైతు ఈకేవైసీ పూర్తి చేయాలని, ఈకేవైసీ పూర్తయిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. మండలంలో ఇప్పటి వరకూ 12వేల ఎకరాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేశారని, మిగిలిన రైతులు ఈ నెల 15వ తేదీ లోపు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించి ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. తద్వారా ఏదేని ప్రకృతి విపత్తు జరిగినప్పుడు పంటలు దెబ్బతింటే ప్రభుత్వం మంజూరు చేసే పెట్టుబడి రాయితీ, పంట బీమా, పంట మీద తీసుకున్న రుణాలపై వడ్డీ మాఫీ వర్తిస్తాయని తెలిపారు. ఆమె వెంట ఏవో సి.చెన్నవీరస్వామి, వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సమన్వయంతో పనిచేద్దాం : ఈఓఆర్‌డి

ప్రజాశక్తి-ఉరవకొండ

సమీక్షలో మాట్లాడుతున్న ఈఓఆర్‌డి చంద్రమౌళి

సమన్వయంతో పని చేసి సీజనల్ వ్యాధులను అరికడదామని, జల జీవన్ మిషన్ పల్స్ సర్వేను వంద శాతం పూర్తి చేద్దామని ఈఓఆర్‌డి చంద్రమౌళి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం లోని సమావేశ భవనంలో శుక్రవారం పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఓఆర్‌డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో జరుగుతున్న జల జీవన్ మిషన్ పల్స్ సర్వేలో ప్రతి ఇంటికీ కుళాయి ఉందా.. లేదా..?, కుళాయిల ద్వారా నీరు సరఫరా అవుతుం దా.. లేదా అని ఇంటింటి సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ హమీదా బేగం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

బ్యుటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

బ్యుటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఈశ్వర్

పామిడి : జన శిక్షణ యోజన పథకం కింద స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన బ్యుటీషియన్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం టిడిపి పామిడి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. అలాగే పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ డి.మల్లేశ్వరి అధ్యక్షతన గర్భిణులకు సీమంతం, 6 నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పౌష్టికాహార ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఒ నాగమణి, సూపర్వైజర్లు లక్ష్మీనారాయ ణమ్మ, రామలక్ష్మి, నాయకులు రమేష్, ప్రభాకర్ చౌదరి, శ్రీనివాస్‌రెడ్డి, గౌస్, సంజీవకుమార్, రామాంజనేయులు, నారాయణస్వామి, బొమ్మా మోహన్, కొట్టం మాలిక్, మహమ్మద్ రఫీ, రాజేష్‌నాయక్, కుమార్, తిమ్మప్ప, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం చంద్రమౌళి

బ్రహ్మసముద్రం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనయుడు 'మోక్షజ్ఞ' జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల బాలకృష్ణ అభిమానులు స్థానిక ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో 50 మందికి, జడ్పీ హైస్కూల్‌లో 50 మందికి, అంగన్వాడీ కేంద్రంలో 30 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రమౌళి, యశోద, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ సత్యమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

సిఐని కలిసిన టిడిపి నాయకులు

శింగనమల : శింగనమల నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కౌలుట్లయ్యను శుక్రవారం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, డేగల శ్రీనివాసులు, జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కోయగూర పెద్దన్న, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తరిమెల చిరంజీవి, మొండిపోగుల స్వామి తదితరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. వారు సిఐ కౌలుట్లయ్యకు పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.

నార్పలలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా

నార్పల : నార్పలలో కొద్ది రోజులుగా పంచాయతీ బోర్లు ఎండిపోయి తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. శనివారం వినాయక చవితి పండగ కావడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నీటి ట్యాంకర్ల ద్వారా ఉద్దిబావిచేను, గారబావి కొట్టాల, చింతవనం కొట్టాల, కోటవీధి, తదితర ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. శుక్రవారం మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వత్థనాయుడు ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ రవీంద్రనాథ్‌రెడ్డి తాగునీటి సరఫరాను పరిశీలించారు. స్థానిక కూతలేరు వంక సమీపంలో రెండు బోర్లు వేయగా నీరు పడ్డాయని, సాధ్యమైనంత త్వరలో ఆ బోర్లకు మోటార్లు బిగించి నీటి ఎద్దడి లేకుండా చూస్తామని తెలిపారు. అలాగే పని చేయని చేతి పంపులను గుర్తించి మరమ్మతులు చేయిస్తామని వారు తెలిపారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు

బెళుగుప్ప : విజయవాడలో వరద బాధితుల కోసం శుక్రవారం బెళుగుప్పలో స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, హెచ్‌ఎం సుమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బ్యానర్ చేతపట్టి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అలాగే దుకాణాలు, ప్రజల నుంచి విరాళల రూపంలో రూ. 60వేలకు పైగా సేకరించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రమేష్‌నాయుడు

నార్పల : మండలంలోని రంగాపురం గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రమేష్‌నాయుడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం అనంతపురంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. రమేష్‌నాయుడు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించడంతో పాటు దాతల సహాయ సహకారాలతో పాఠశాలకు అవసరమైన టేబుల్స్, సీలింగ్ ఫ్యాన్స్ సమకూర్చారు. పభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించే పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులు సీట్లు సాధించేలా విశేష కృషి చేశారన్నారు.

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

కళ్యాణదుర్గం : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కెవికె కోఆర్డినేటర్ చంద్రాయుడు సూచించారు. ఆయన స్థానిక శాస్త్రవేత్తలతో కలిసి శుక్రవారం ఆముదం పంటను పరిశీలించారు. పంటకు సోకిన తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. గాలిలో తేమశాతం, ఉష్ణోగ్రత, వర్షపాతం, తెగుళ్లు సోకే విధి విధానాలపై రైతులకు వివరించారు. రైతులు ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, పంట దిగుబడి, నీటితడులు, ఎరువుల వాడకం, రసాయనిక ఎరువులు, మందుల పిచికారిపై వివరించారు.

జెసి పవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మాజీ మంత్రి జెసి.దివాకర్‌రెడ్డి తనయుడు జెసి.పవన్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని గన్నెవారిపల్లి కాలనీలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కాలనీకి చెందిన జగ్గారెడ్డి, వెంకటరమణ, హుస్సేన్‌బాషా, గణేష్‌రెడ్డి, వెంకటశివ, అనిల్, రంగ, మావలి, మహమ్మద్‌బాషా జెసి పవన్‌కుమార్ రెడ్డి ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే టిడిపి నాయకులు చిన్న జలాలపురం సుధాకర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జెసి పవన్‌ని ఆయన నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



జెసి.పవన్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య

ప్రజాశక్తి-శింగనమల

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య, భాస్కర్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్య, ఆనందరావుపేటలో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20వేలు, ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేయాలని, వెంటనే క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. గ్రామాల్లో కూలీలు వలస పోకుండా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజుకు రూ. 600 కూలి, పనిముట్లు, బకాయి వేతనాలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో కూలీలు ప్రమాదాలకు గురైతే ఆ కుటుంబానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, కనీస సౌకర్యా లు కల్పించాలన్నారు. పశువుల షెడ్లు, కోళ్ల ఫారాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికీ జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. శింగనమల చెరువు కింద కాలువల్లో పూడికతీత పనులు, రైతుల భూముల్లో గడ్డి పెంపకం, పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాల న్నారు. శ్మశానవాటికల్లో కంపచెట్లు తొలగించాలని, గ్రామాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, పంట పొలాలు కోతకు గురైన ప్రాంతాల్లో రాతి గోడలు ఏర్పాటు చేయాలన్నారు. కొండ దిగువ ప్రాంతాల్లో నీటి నిల్వ కందకాలు, ట్రెంచ్ పనులు చేపట్టాలన్నారు. గ్రామ సభల ద్వారా పనులు ఎంపిక చేసి చేపట్టాలన్నారు. సమావేశంలో ఓబిరెడ్డి, కొండారెడ్డి, జయరాముడు, సుంకన్న, సూర్యప్రకాష్, రామాంజనేయులు, ఎర్రిస్వామి, కుల్లాయిస్వామి, ఆంజనేయులు, నాగేంద్ర, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-ఉరవకొండ

కలెక్టర్ వినోద్‌కుమార్‌కు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను శుక్రవారం వారి కార్యాలయంలో శాసనమండలి కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కలెక్టరేట్‌ల కలిసి పలు సమస్యలు విన్నవించారు. శ్రీరామిరెడ్డి, శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చాలని కోరారు. రాయదుర్గం-అనంతపురం మధ్య దాదాపు 52 గ్రామాల ప్రజలకు రవాణా సౌకార్యార్థం పిఎబిఆర్ బ్యాక్ వాటర్ ప్రవాహంపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని విన్నవించారు. కూడేరు మండలంలో 132 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించా లని కోరారు. వార్షిక ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 12వ తేదీ ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు చేశామని కలెక్టర్ తెలిపారు.

నీటి ఎద్దడి నివారణే ప్రధాన లక్ష్యం

ప్రజాశక్తి-కుందుర్పి

పంపు మోటార్ దించుతున్న సర్పంచి, పంచాయతీ కార్యదర్శి

నీటి ఎద్దడిని అరికట్టడమే ప్రధాన లక్ష్యమని ఎర్రగుంట పంచాయతీ సర్పంచి ఎఆర్.విశాలాక్షివన్నూర్‌రెడ్డి తెలిపారు. శ్రీరామిరెడ్డి కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామంలో నీటి సమస్య తెలత్తింది. దీంతో శుక్రవారం బోరులోకి కొత్త పంపు మోటారు దింపారు. సర్పంచి విలేకరులతో మాట్లాడుతూ ఎర్రగుంట గ్రామపంచాయతీకి శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం ద్వారా నీరందేది. అయితే శ్రీరామిరెడ్డి కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామంలో నీటి సమస్య తీవ్రమైందన్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాజీ తలారి రంగయ్య వేయించిన బోరులోకి పంచాయతీ నిధులతో కొత్త పంపు, మోటారు, పైపులు కొనుగోలు చేసి దించామన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడడమే మా లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, ఉపసర్పంచి వన్నూరప్ప, ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్వర్ణప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న రమణారెడ్డి

చిన్నారులకు 'అమ్మ' సాయం

అనంతపురం : రూరల్ మండలంలోని కెకె కాలనీ పంచాయతీ సిఎస్ పురంలో ఇటీవల నాగజ్యోతి మృతి చెందడంతో ఆమె ఇద్దరు కుమారులు అనాథలయ్యారు. వారికి అమ్మ స్వచ్ఛంద సంస్థ చేయూత అందించింది. ఆ పిల్లలు 9, 6వ తరగతి చదువుతున్నారని, వారికి తమ వంతు సాయం అందిస్తామని అమ్మ సంస్థ అధినేత తరిమెల రమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం చిన్నారులకు రూ. 10వేల రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకులతో పాటు రూ. 20వేలు నగదు అందజేశారు. బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సాయమందిస్తామని భరోసా ఇచ్చారు.

బీమా పాలసీలపై పన్ను తగదు

రాయదుర్గం : బీమా పాలసీలపై వస్తు సేవల పన్ను(జిఎస్‌టి) విధించడం తగదని విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ తెలిపారు. భారతీయ జీవిత బీమా సంస్థ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించారు. ముఖ్య అతిథి సత్యనారాయణ జీవిత బీమా ఆవశ్యకతను వివరించారు. 'దేశంలో జీవిత బీమా సంస్థ పాత్ర' అంశంపై సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశంలో సంస్థ అధికారులు సతీష్‌బాబు, రోజావతి, పద్మావతి, ప్రమీలదేవి, అభివృద్ధి అధికారులు రవికుమార్, శ్రీనివాసులు, నరేష్, సిబ్బంది, ఏజెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిశు మందిరం విద్యార్థులకు బహుమతులు

రాయదుర్గం : గుంతకల్లులో జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో పట్టణంలోని సరస్వతి శిశు మందిరం విద్యార్థులు పలు బహుమతులు సాధించారు. నూతన ఆవిష్కరణల విభాగంలో ప్రణీత్, సింపుల్ మిషన్ విభాగంలో పద్మావతి, వాటర్ కన్వెన్షన్ విభాగంలో శ్రీజన్య ప్రథమ స్థానాల్లో నిలిచారు. గ్రాండ్ కాంపిటేటర్ ఇన్ సైన్స్ ఫెయిర్ విభాగంలో కె.ఆశ్రిత తృతీయ స్థానం సాధించింది. విద్యార్థులతో పాటు, హెచ్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కమిటీ అధ్యక్షులు పి.ధనార్జున అభినందించారు. పాఠశాల కమిటీ కార్యదర్శి నీలకంఠ, కోశాధికారి తుకారాం విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.

లింగ వివక్షను నిర్మూలిద్దాం

ఉరవకొండ : మండలంలోని మోపిడి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్‌ఎండి షఫీ లింగ నిష్పత్తి, లింగ వివక్ష నిర్మూలన, ఆడపిల్లల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మోపిడిలో ఆడ, మగ నిష్పత్తిలో చాలా వ్యత్యాసం ఉందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. స్కానింగ్ ద్వారా కడుపులో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, ఉద్దేశ పూర్వకంగా అబార్షన్ చేస్తే అబార్షన్ చేసిన ఆసుపత్రి సిబ్బందికి శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో హెబ్సిబా, ఎఎన్‌ఎం అనూష, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో కంటి పరీక్షలు

నార్పల : మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం బి.పప్పూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తమని పారామెడికల్ ఆప్తాల్మిక్ ప్రసాద్ తెలిపారు. ప్రిన్సిపల్ కె.లక్ష్మీ నారాయణ, స్థానిక వైద్యురాలు కె.హాజీర, డాక్టర్ వై.మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు 150 మంది విద్యార్థులను పరీక్షించగా 20 మందికి కంటి అద్దాలు అవసర మని నిర్ధారించారు. శిబిరంలో సూపర్వైజర్ శ్రీరాములు. వైద్య సిబ్బంది అనసూయమ్మ, అంజలి, ఆశా కార్యకర్తలు కె.రామసుబ్బమ్మ, బి.మాధవి, డి.కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్త మనోహర్, తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

కుందుర్పి : ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులకు అన్యాయం చేస్తే ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తప్పవని ఎంపీడీవో లక్ష్మినరసింహ హెచ్చరించారు. ఆయన శుక్రవారం కుందుర్పి సచివాలయన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందించాలని, కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్‌డిఒ రాణిసుస్మిత తెలిపారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాల వినియోగంపై ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కోఆర్డినేటర్ మోహన్, ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దామని గవి మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి, రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. పట్టణానికి చెందిన టి.పవన్‌కు మార్, టి.సుమలత దంపతుల సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శివప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు గణేష్ బాబు, నిస్వార్థ సేవా సంస్థ సభ్యులు శర్మాస్‌వలి, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు లావణ్య పాల్గొన్నారు.

బెళుగుప్ప : స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఉచితంగా వినాయకుని మట్టి ప్రతిమలతో పాటు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్ర, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, తగాదాలు, అల్లర్లు చేసుకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ శివ హెచ్చరించారు.

మట్టి వినాయకుల పంపిణీ

అనంతపురం : నగరంలోని సాయి అప్నా మోటార్ డ్రైవింగ్ స్కూల్ యజమాని వర్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న సాయి అప్నా మోటార్ డ్రైవింగ్ స్కూల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి పిఆర్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి హాజరై పంపిణీ చేశారు. కార్యకమంలో వైసిపి నాయకులు కిరణ్‌కుమార్, విజయ్‌వర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-రాయదుర్గం

గుత్తిలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గుమ్మగట్ట మండలంలోని మహాత్మగాంధీ జ్యోతిబా పూలే పాఠశాలలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా? హెచ్‌ఐవి/ఎయిడ్స్'పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఐవి/ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధుల సంక్రమణ, నివారణ, మందులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమములో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంఠ, హెచ్‌ఎం శ్రేదేవి, ఆరోగ్య కార్యకర్త పార్వతి, అరుణ, పాఠశాల, మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్స్, పీర్ ఎడ్యుకేటర్స్, మహిళా సిబ్బంది, పాల్గొన్నారు.

గుత్తి : పట్టణం లోని కెజిబివి, శ్రీసాయి డిగ్రీ కళాశాలలో హ్యాండ్స్ స్వచ్ఛం ద సంస్థకు చెందిన టిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్ హెచ్‌ఐవి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్షత చూపరాదన్నారు. కార్యక్రమంలో శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.వెంకటేశ్వర్లురెడ్డి, నిజాముద్దీన్, టిఐ ప్రాజెక్టు మేనేజర్ జి.రమేష్, సందీప్‌కుమార్, ఎఎన్‌ఎం ఎన్.కవిత, ఒఆర్‌డబ్ల్యులు డి.కృష్ణవేణి, షేక్ శంషాద్, జి.రాధాకుమారి, లావణ్య, పి.జోష్ణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గార్లదిన్నె : మండలంలోని ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన రైతు అంగజాల నాగార్జున(28) శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందడాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. నాగార్జున తన వ్యవసాయ పొలంలో స్టార్టర్ పెట్టి దగ్గరికి వెళ్లి మోటారు ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. సమీపంలో పని చేస్తున్న కూలీలు గమనించి వెంటనే హుటాహుటిన ఆటోలో గార్లదిన్నెలో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. నాగార్జునకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అనంతపురం ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్.. వ్యక్తి మృతి

తాడిపత్రి రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామం వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని గదరగట్టపల్లి గ్రామానికి చెందిన లాలెప్ప(45), విఘ్నేశ్వర్ ద్విచక్ర వాహనంపై తాడిపత్రి వైపు వెళ్తుండగా తాడిపత్రి-నంద్యాల ప్రధాన రహదారిపై వెంకటరెడ్డిపల్లి గ్రామం వద్ద ఓ ట్రాక్టర్ ఢీకొంది. దీంతో లాలెప్ప అక్కడికక్కడే మృతి చెందగా విఘ్నేశ్వర్ కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. విఘ్నేశ్వర్‌ను స్థానికులు హుటాహుటిన తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లడ్డూలతో ఏర్పాటు చేసిన శివలింగం

షిరిడి సాయి స్వీట్స్‌లో లడ్డూలతో శివలింగం ఆకృతి

అనంతపురం : వినియోగదారుల కోరిక మేరకు శుక్రవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న షిరిడి సాయి స్వీట్స్ షాపులో శివలింగం ఆకృతిలో 15 కిలోల లడ్డూను తయారు చేసినట్లు ఆ సంస్థ అధినేత భవాని రవికుమార్ తెలిపారు. వినాయక చవితి పురస్కరించుకొని పలువురు భక్తుల కోరిక మేరకు ప్రత్యేకమైన లడ్డూ తయారుచేసి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో షిరిడి సాయి స్వీట్స్ షాపు సిబ్బంది పాల్గొన్నారు.

18న బహిరంగ వేలం

గుత్తి : మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథస్వామి ఆలయ ఆవరణలో ఈ నెల 18వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో కె.నాగేంద్రుడు తెలిపారు. ఆలయంలో భక్తులు సమర్పించే తలనీలాలు సేకరించు హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహిస్తామని, పాటదారులు రూ. 20 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

అనంతపురం : అనంతపురం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని నేతాజీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. బాల సంజీవిని కిట్లు పంపిణీ చేశారు.

శింగనమల చెరువు పరిశీలన

శింగనమల : శ్రీరంగరాయలు(శింగనమల) చెరువును శుక్రవారం ఆర్‌డిఒ వసంతబాబు, డీఎస్పీ ప్రతాప్‌కుమార్, అనంతపురం తహశీల్దార్ హరికుమార్ పరిశీలించారు. వినాయక చవితి సందర్భంగా విగ్రహాల నిమజ్జనం కోసం చెరువు పాతమరవ వద్ద స్థలాన్ని అధికారులు పరిశీలించారు.

డెంగీపై అవగాహన

యాడికి : డ్రై డే ఫ్రై డేలో భాగంగా స్థానిక సచివాలయం-1 పరిధిలో ప్రజలకు మలేరియా, డెంగీపై అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతంలో దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. ప్రతి శుక్రవారం నీటి తొట్టెలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలన్నారు. కత్తి మనుపల్లి గ్రామంలో ప్రజలకు మలేరియా, డెంగీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీరామ్ కుమార్, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఎఎన్‌ఎం ప్రమీలమ్మ, మరియమ్మ, ఎంఎల్‌హెచ్‌పి వరలక్ష్మి, సబిహ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Notice

మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మార్కాపురం

MVOP NO: 36/2022

Kamma Mahesh ...పిటిషనర్

వర్సెస్

Sathana baskar & 2 Others ...రెస్పాండెంట్స్

To

R1) sathana baskar
S/O subbanna, Door no 7-406,
Raninagar, Anantapuram town & district
Pin-515001, Driver of bus bearing no
AP 27UB7111,

పై నెంబర్ గల కేసును పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేయగా, మీకు నోటీను నిమిత్తం కోర్టుద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత శ్రీకోర్టువారు పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేదీ:30-09-2024న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని లేదా మీ లాయర్ ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియ పరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ 30-09-2024

ఇట్లు
వేముల వెంకట పవన్ కుమార్
అడ్వకేట్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9885384348

Notice

మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మార్కాపురం

MVOP NO: 14/2023

Between:

Budala suraiah ...పిటిషనర్

వర్సెస్

Y Purna Chaeedran &2 Others ...రెస్పాండెంట్స్

TO.

R2) Guntur Ramesh Babu
S/o Radha Krishnaiah Door no.12-155-G9, satyanarayana Peta , Guntakal (p)
Ananthapuram district -515801, Owner of tanker lorry b.no.AP 02TE1558,

పై నెంబర్ గల కేసును పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేయగా, మీకు నోటీను నిమిత్తం కోర్టుద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత శ్రీకోర్టువారు పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేదీ:27-09-2024న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని లేదా మీ లాయర్ ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియ పరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ 27-09-2024

ఇట్లు
వేముల వెంకట పవన్ కుమార్
అడ్వకేట్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9885384348

In The Court Of The Prl.District Judge, Ananthapuramu

E.P.No:517/2023 in A.A.No:97/2019

Between:

M/s Shriram Finance Limited, Guntakal Branch, Rep.by its Special Power of Attorney/Authorized Signatory G.Raghavendra **...Decree Holder**

And

1.C.Ashok Vardhan, 2.P.Anjineyulu **...Judgement Debtors**

Notice To J.Dr No:1

J.Dr No:1 C.Ashok Vardhan S/o C.Parvathappa, D.No:20-523-A, Hanumesh Nagar, Guntakal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 1వ J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 12/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.PRABHAKAR REDDY,
Advocate, Anantapuramu. Cell:7702639473

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మా కక్షిదారుడయిన అంబటి తిరుమల రెడ్డి తండ్రి:ఎ.నారాయణరెడ్డి, నివాసం:డోర్ నెం:12/4-938-3, ఆదర్శ నగర్, అనంతపురం టౌన్ అనువారు తనకు హక్కు అనుభవం గల షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంటు నెం.12546/1998 తేదీ:10-12-1998 అంబటి తిరుమల రెడ్డి తండ్రి:ఎ.నారాయణరెడ్డి, అనంతపురం గారి పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రం అనంతపురం తాడిపత్రి బస్టాండు పాతవూరు జిరాక్స్ సెంటర్ దగ్గర పోగొట్టుకొన్నానని ఈ విషయము 1వ పట్టణ పోలీసు స్టేషన్ అనంతపురం నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొందివున్నారని కావున ప్రస్తుతం తమవద్ద ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి గానీ సదరి పత్రం గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల నాకు తెలపుగోరుచున్నాను.

ప్రకటన

అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్॥డి॥కి చేరిన అనంతపురం గ్రామ పొలం అనంతపురం మునిసిపల్ ఏరియాలోని ఆస్తి వివరం

వార్డు-పాత-8, క్రొత్త-21, సరిక్రొత్త-28, S.No:315/2 A.C.13.75, పైకి A.C.10.80, L.P.No:98/85 ఈ పైకి A.C.0.06, H.S:0.024, Plot No:50,

చెక్కుబంది: తూర్పు:ప్లాటు నెం:57, **దక్షిణం:**ప్లాటు నెం:51, **పడమర:** 33 అ॥రోడ్డు, **ఉత్తరం:**33 అ॥రోడ్డు.

A.SURESH KUMAR,
Advocate, Anantapuramu. Cell:9440204098

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
44వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం
అనంతపురం
12 పేజీలు శనివారం 07-09-2024

ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సాధించేలా శిక్షణ

- విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనల వైపు అడుగులు వేసేలా ప్రోత్సాహం
- మేనేజ్ మెంట్ విద్యలో రెండు నూతన యూజీ కోర్సులు

జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు

వార్త 4లో

"కర్నాటక ప్రభుత్వం నిర్మించదలచిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ రాయలసీమ జిల్లాలకు మరణశాసనం లాంటిది. దీని వల్ల కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి అప్పర్‌భద్ర నిర్మాణాన్ని ఆపించేలా కేంద్రంతో మాట్లాడాలి. లేకుంటే రాయలసీమ మరింత తీవ్రంగా నష్టపోతుందని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.

అప్పర్ భద్ర నిర్మాణం

రాయలసీమ జిల్లాలకు మరణశాసనం..!

ప్రజాశక్తి-అనంతపురం

కృష్ణా, తుంగభద్ర నీటి లభ్యతపై ఆధారపడ్డ శ్రీశైలం ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలకు జీవనాడి. ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోకి తుంగభద్ర నీరు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. నీటి లభ్యత తగ్గిపోవటం వలన కేవలం కష్ణానది నీటి పైన మాత్రమే శ్రీశైలం ప్రాజెక్టు ఆధారపడాల్సి వస్తోంది. తద్వార శ్రీశైలం ప్రాజెక్టు నీటి లభ్యత తగ్గిపోయి కేసీ కెనాల్ నిరుపయోగంగా మారిపోతుంది. కర్నూలు, కడప జిల్లాలో కేసీ కెనాల్ పైన ఆధారపడ్డ లక్షలాది ఎకరాల ఆయకట్టు రైతులు తాగునీరు లేక వేల గ్రామాల ప్రజలు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. అదేసమయంలో అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే తుంగభద్ర నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుకునే అవకాశం లేదు. దీంతో కేవలం కృష్ణా నది నీటి పైన మాత్రమే మనుగడ కొనసాగించే పరిస్థితుల్లోకి శ్రీశైలం ప్రాజెక్టు నెట్టివేయబడుతుంది. తద్వారా హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీంతో అనంతపురం, చిత్తూరు జిల్లాలోనీ ఆయకట్టు రైతులు, ప్రజలు తాగు, సాగునీరు లేక కష్టాలు పడాల్సి వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీటి లభ్యత తగ్గిపోవటం వల్ల శ్రీశైలం విద్యుత్ కేంద్రం కూడా నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది.

అప్పర్‌భద్రతో సీమకు నష్టం

కర్నూలు జిల్లాలోనీ సుంకేసుల ప్రాజెక్ట్‌లో నీటిలభ్యత తగ్గిపోయి కర్నూలు జిల్లాలో నిర్మించ తలపెట్టిన గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణం నిర్వీర్యం అవుతుంది. ఎగువ రాష్ట్రమైన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాయలసీమ జిల్లాలు

అయిన కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల రైతులు, ప్రజలు తీవ్రమైన అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. రాయలసీమకు మరణ శాసనం అయినటువంటి అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ ను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరు ప్రజాప్రతినిధులపై ఉంది. రాయలసీమకు అన్యాయం జరుగుతుందని తెలిసినా కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణపై అటు కేంద్ర ప్రభుత్వం దగ్గరకానీ, ఇటు కర్నాటక ప్రభుత్వం దగ్గరకానీ నాటి పాలకులు అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దుర్మార్గం. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకొలేక పోవటం విచారకరం. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆపించేలా ప్రస్తుత పాలకులు అయినా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాల్సి ఉంది.

2019 ఎన్నికల్లో కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లా ప్రజల ఆశీర్వాదంతో 49 ఎమ్మెల్యే స్థానాలు, 8 ఎంపీ స్థానాలు గెలుచుకున్నారు. ప్రస్తుం ఇంత కంటే ఎక్కువ స్థానాలనే కూటమి ప్రభుత్వం రాయలసీమలో గెలుచుకుంది. అయితే రాయలసీమలోని 104 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపేసి రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్న అంశంపై స్పందన నామమాత్రంగానే ఉంటోంది. సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల గురించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై పాలకులు ఇప్పటి వరకు ప్రస్తావించిన దాఖలాలు నామమాత్రమే. కర్నాటక ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ గురించి ఏమాత్రం మాట్లాడకపోవడం సరికాదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలు ప్రతి సారి గంపెడాసలతో నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. అయితే ప్రజాప్రతినిధులు మాత్రం రాయలసీమకు జీవనాడిగా ఉన్న ప్రాజెక్టుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. ఓన్నికల ముందు అన్నీ మాట్లాడే నాయకులు ఆ తర్వా మౌనం దాలుస్తున్నారు. దీంతో రాయలసీమకు ముఖ్యంగా సాగునీటి అంశంలో నష్టం వాటిల్లుతోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

టిడిపితో మేలు జరిగేనా..?

2024 ఎన్నికల్లో కూటమిగా జట్టు కట్టిన టిడిపి, జనసేన, బిజెపిలు ఘన విజయం సాధించాయి. రాయలసీమలో గతంలో ఎన్నడూ సాధించలేని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను ఆ పార్టీలు సాధించాయి. ఇలాంటి పరిస్థితుల్లో సాగు నీటి కేంద్రంపై ఒత్తిడి చేసేందుకు మంచి అవకాశం దొరికింది. ముఖ్యంగా టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు అన్ని విధాలా సమర్థవంతమైన పాలన అందిస్తానంటూ పదేపదే చెబుతున్నారు. సాగునీటిపైనా ఈయనకు అపార అనుభవం ఉన్న నేపథ్యంలో పక్క రాష్ట్రాలు నిర్మిస్తున్న డ్యాంలపై దృష్టి సారించాల్సి ఉంది. సాగునీటి ప్రాజెక్టు పనులు ముందుకు సాగాలన్నా, అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు రావాలని ఆ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ప్రచారం చేసుకున్న విధంగా, ఆచరణలో చేసి చూపించాల్సి ఉంది.

ఖనిజసంపదల నిలయం 'అనంత' ..!

అనంతపురం జిల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జ్ ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.

వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి

విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహళ్ మండలంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.

ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జ్ ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ,
వినాయకచవితి
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో పేద ప్రజల
గుండెచప్పుడును వినిపిస్తూ,
నిజాలను నిర్భయంగా రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం
సందర్భంగా, వినాయకచవితి సందర్భంగా
ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

మీ శ్రేయోభిలాషి
అనంతపురం నగర పాలక సంస్థ

ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ, వినాయకచవితి
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల
గుండెచప్పుడును వినిపిస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా,
వినాయకచవితి సందర్భంగా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకుఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

మీ శ్రేయోభిలాషి
అనంతపురం నగర పాలక సంస్థ

ఉపాధి నైపుణ్యాభివృద్ధి సాధించేలా శిక్షణ

అనంతపురం జెఎన్‌టియును జాతీయ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో నిలపడంతో పాటు ఇందులో విద్యను అభ్యశించిన ప్రతి విద్యార్థి మంచి ఉపాధి అవకాశాలు, నూతన పారిశ్రామిక వేత్తలుగా తయారు అయ్యే విధంగా ప్రోత్సాహించేందుకు కృషి చేస్తాం. జాతీయ నూతన జాతీయ విద్యావిధానాన్ని వర్శిటీ పరిధిలోని అన్ని కళాశాలల్లో అమలు చేస్తాం. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అనంతపురం జెఎన్‌టియును పరిశోధనలు, నైసుణ్యాభివృద్ధిలో సాంకేతిక సొబుగులు పూయిస్తాం అని అనంతపురం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుధ్శర్శన రావు తెలిపారు. ప్రజాశక్తి 44 వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం

స్కిల్ సైన్స్‌స్‌తో ప్రత్యేక తర్ఫీదు
విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనల వైపు అడుగులు వేసేలా ప్రోత్సాహం
మేనేజ్‌మెంట్ విద్యలో రెండు నూతన యూజీ కోర్సులు
అటానమస్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు పెంచేలా పర్యవేక్షణ
ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ప్రశ్న : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ఈ విద్యాసంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశాలు మెరుగుపడ్డాయా..?

విసి : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ఈఏపి సెట్ 2024 ద్వారా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించంతో అన్ని ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలు, జెఎన్‌టియు కలికిరి, పులివెందుల, అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల్లో దాదాపు పూర్తయ్యాయి. ఇది మంచి శుభపరిణా మం. గతంలో ప్రభుత్వంలో ఇటువంటి పరిస్థితి ఉండేది కాదు.

ప్ర : జెఎన్‌టియు కళాశాలల్లో అధ్యాపకుల కొరతను ఎలా అధిగమిస్తారు..?

విసి : గత ప్రభుత్వం అధ్యాపకులు భర్తీ కోసం హడావుడిగా నిబంధనలు పాటించకుండా నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై అనేక మంది అభ్యతరం తెలుపుతూ కోర్టులకు వెళ్లారు. దీంతో నూతన ప్రభుత్వ గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫకేషన్ రద్దు చేసి నూతన ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకుంది. అప్పటి వరకు అడహక్ అధ్యాపకులు ద్వారా విద్యార్థలకు విద్యాభోదన జరుగుతుంది.

ప్ర : రెగ్యులర్ అధ్యాపకుల ఉద్యోగోన్నతులు ఎప్పుడు..?

విసి : రెగ్యులర్ అధ్యాపకులకు వారి ప్రతిభకు అనుగుణంగా కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ (సిఎఎస్) అసిస్టెంట్ ప్రొఫెసర్లుకు అసోషియేట్‌గా, అసోసియేట్ ప్రొఫెర్లును ప్రొపెసర్లుగా ఉద్యోగోన్నతులు కల్పించేందుకు నోటిఫికేష్ జారీ చేశాం. సెప్టంబర్ నెల అఖరులోపు ఈప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం.

ప్ర : సాంకేతిక విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాబివృద్ధికి ఎలువంటి చర్యలు చేపట్టారు.?

విసి : సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సూచన మేరకు అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కిల్ సైన్స్‌స్, సీమెన్స్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా సాంకేతిక విద్యార్థులకు నైపుణ్యం పెంపుదల చేసి వారిని చిన్న పాటి కంపెనీల్లో కాకుండా మల్టీనేషన్ కంపెనీల్లో ఉద్యోగాలు పొదే విధంగా, పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకు అనుగుణంగా 16 రకాల స్కిల్ ల్యాబ్‌లు ఒకే గొడుగు కిందకు తెచ్చేలా నూతన స్కిల్ సైన్స్ సెంటరును ఏర్పాటు చేశాం. అనంతపురం జెఎన్‌టియులో ఉన్న సీమెన్స్ ల్యాబ్ ద్వారా ఇప్పటికే 16 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చాం.

ప్ర : మేనేజ్‌మెంట్ విద్యలో నూతన కోర్సులు ప్రవేశ పెడుతున్నారా..?

విసి : అనంతపురం జెఎన్‌టియులో మేనేజ్‌మెంట్ విద్యను అధిక ప్రాధాన్యత ఇప్పటికే ఉంది. పీజీ కోర్సులు నడుస్తున్నాయి. వీటిని మరింత పెంపుదలలో భాగంగా రాబోయే విద్యా సంవత్సరంలోపు యూజీ స్థాయిలో బిబిఎ, బిసిఎ కోర్సులు ప్రవేశ పెట్టనున్నాం. అంతే కాకుండా ఎంబిఎ విభాగాన్ని ప్రస్తుతం అనంతపురం జెఎన్‌టియు ప్రాంగణం లో ఉంది. దీన్ని వర్శిటీ పరిపాలనా భవనం వెనుక ఉన్న పాత సెంట్రల్ యూనివర్శిటీ భవనంలోకి మార్చబోతున్నాం.

ప్ర: జెఎన్‌టియు పరీక్షల విభాగం పటిష్టతకు ఎటువంటి చర్యలు చేపట్టారు.?

విసి : అనంతపురం జెఎన్‌టియు పరీక్షల విభాగంలో ఇప్పటిటికే అధునిక సాంకేతిక పద్ధతుల్లో విద్యార్థులకు వేగవంతమైన సేవలు అందిస్తున్నాం. పరీక్షల ఫలితాలు వేగవతంగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం. అనంతపురం జెఎన్‌టియు ప్రతి విద్యార్థి సర్టిఫికెట్స్ డీజీ లాకర్ ఉండేలా చర్యలు చేపట్టాం. ఇప్పటికే 80 వేల మంది విద్యార్థులు సర్టిఫికెట్స్ డీజీ లాకర్‌లో అప్‌లోడ్ చేశాం. అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ప్రతి రికార్డులు కూడా డీజీ లాకర్‌లో ఉండేలా చర్యలు చేపట్టాం.రాష్ట్రంలోనే అనంతపురం జెఎన్‌టియు 11.85 లక్షల రికార్డులు డీజీ లాకర్‌లో భద్రపరిచి మెదటి స్థానంలో నిలిచింది.

ప్ర: బీ ఫార్మసీ ప్రవేశాలు ఎప్పుడు ఉండవచ్చు..?

విసి : ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా నిబంధనలు మేరకు అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ప్రతి ఫార్మసీ కళాశాలను ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీలు ద్వారా ఆయా కళాశాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యార్థుల నిష్పత్తి ప్రకారం అధ్యాపకులు, ల్యాబ్‌లు పరిశీలించి నివేదికలు కోరాం. వారు నివేదికలు ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఆయా కళాశాలకు సీట్లు ఇస్తాం. ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా నుంచి ఆమెదం వచ్చిన వెంటన్ బీ.ఫార్మసీ అడ్మిష్ల ప్రక్రియ మెదలవుతుంది. ఈ ఏడాది నుంచి అనంతపురం జెఎన్‌టియు పరిధిలో మరో నాలుగు ఫార్మసీ కళశాలు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి.

కొనసాగు...తున్న సాగునీటి ప్రాజెక్టులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జల్లా అంటూనే గుర్తుకొచ్చేది కరువు. జైసల్మీర్ తరువాత అత్యల్ప వర్షపాతం కురిసే ప్రాంతం. జిల్లా సగటు సాధారణ వర్షపాతం 512.5 మిల్లీమీటర్లు ఉంది. 700 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం పడే ప్రాంతాల్లో 30 శాతానికి పైగా సాగునీటి వసతి కల్పించబడి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కానీ జిల్లాలో సాగునీటి లభ్యత 20 శాతంలోపే ఉంది. అది కూడా భూగర్బ జలాలను కలుపుకుని. ఉపరితలంగా లభించే నీరు పది శాతంలోపే ఉంటుంది. ఈ జిల్లాకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తామని పాలకులు అనేక ఏళ్లుగా వాగ్ధానాలు చేస్తూనే ఉన్నారు. కాని ఇప్పటికీ అవి కార్యరూపం దాల్చడం లేదు. ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉండటంతో పూర్తి సామర్థ్యంతో నీటిని అందుకోలేని దుస్థితి నెలకొంది.

అధ్వాన్న స్థితికి చేరిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ (హెచ్‌ఎల్‌సి)

అనంతపురం జిల్లాకు నిఖరమైన సాగునీటి జలాలున్న ప్రాజెక్టు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఒక్కటే. ఈ ప్రాజెక్టుకు తుంగభద్ర డ్యామ్ నుంచి ఎగువ ప్రధాన కాలువ ద్వారా నీటిని అందించడం జరుగుతోంది. 1956లో ఈ డ్యామ్ నిర్మాణం పూర్తయిన సమయంలో ఎగువ ప్రధాన కాలువకు 32.50 టిఎంసిల నీళ్లను కేటాయించారు. దీని ప్రకారం 2.82 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చే విధంగా ఆయకట్టుకు గుర్తించారు. ఇందులో 1.45 లక్షల ఎకరాలు అనంతపురం, 14,255 ఎకరాలు ఆలూరు బ్రాంచ్ కాలువ కింద కర్నూలు జిల్లాకు 1.25 లక్షల ఎకరాలు కడప జిల్లాలోని మైలవరం, పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు కేటాయించారు. తుంగభద్ర డ్యామ్ పూడిక కారణంగా నిలువ సామర్థ్యం తగ్గడంతో ఇప్పుడు 26 టిఎంసిల వరకే ఏడాదికి కేటాయిస్తున్నారు. 1956లో నిర్మించిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. దీన్ని ఆధునీకరించాలని 2008లో రూ.458.42 కోట్లతో పనులు చేపట్టారు. ఈ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. రూ.309 కోట్లు ఖర్చు చేశాక గత వైసిపి ప్రభుత్వ హయాంలో పనులను రద్దు చేశారు. పనులు మధ్యలో ఆగిపోయిన నేపథ్యంలో కాలువ గట్లు పూర్తిగా బలహీనపడ్డాయి. నీరు పూర్తి సామర్థ్యంలో విడుదల చేస్తే ఎక్కవక్కడే గండ్లు పడిపోతున్నాయి. దీని ఆధునీకరణ చేపట్టాల్సిన అవసరముంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం పనులను ఏ విధంగా చేపడుతుందో చూడాల్సి ఉంది.

జిల్లా వైశాల్యం : 10204 చ.కిలోమీటర్లు
అటవీ వైశాల్యం : 790.06 చ.కిలోమీటర్లు
రెవెన్యూ డివిజన్లు : 3
రెవెన్యూ మండలాలు : 31
గ్రామ పంచాయతీలు -577
నగర పాలక సంస్థం : 1
మున్సిపాలిటీలు : 5
జనాభా మొత్తం 22.40
(2011 జనాభా లెక్కల ప్రకారం)
స్త్రీలు : 11.08 లక్షలు
పురుషులు : 11.32 లక్షలు
గ్రామీణ జనాభా : 14.87 లక్షలు
పట్టణ జనాభా : 7.53 లక్షలు
స్త్రీ పురుష నిష్పత్తి : 1000:977
భూమి :
మొత్తం భూమి : 28.07 లక్షల ఎకరాలు
సాగుభూమి : 14.85 లక్షల ఎకరాలు
పారమెంటు స్థానాలు : 1
అసెంబ్లి స్థానాలు : 7

హంద్రీనీవా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

అనంతపురం జిల్లా సాగు,తాగునీటి కష్టాలు తీర్చే ఆలోచనతో చేపట్టిన హంద్రీనీవా అడుగులు ముందుకు మూడు.. వెనక్కు నాలుగు అడుగులు అన్న చందంగా మారింది. శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్ నుంచి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగు,తాగునీటిని 40 టిఎంసిలు ఇవ్వాలన్నది లక్ష్యం. ఇందులో ఒక్క అనంతపురం జిల్లాకే 23 టిఎంసిలు ఇవ్వాలని నిర్ణయించి ప్రారంభించారు. దీని ద్వారా అనంతపురం జిల్లాలో 2.65లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందివ్వాలన్నది లక్ష్యం. అయితే తరువాత వచ్చిన డిమాండ్లు ఇతర కారణాలతో ఒక్క అనంతపురం జిల్లాకే 40 టిఎంసిల నీళ్లు అవసరమవుతాయి. దీంతో ఇప్పుడున్న కాలువ ప్రవాహ సామర్థ్యంతో నీటిని తీసుకురావడం సాధ్యం కాదని, ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయించారు. ఇందుకు ఆరు వేల కోట్లతో టెండర్లు ఆహ్వానించారు. కాని పనులు మాత్రం ప్రారంభవలేదు. ఉన్న అరకొర నీళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుపై ఆధారపడి రూ.803 కోట్లతో చేపట్టిన అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం, రూ.968 కోట్లతో చేపట్టిన భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం, రూ.890 కోట్లతో ఉరవకొండ ప్రాంతంలో చేపట్టిన కమ్యూనిటీ లిప్టు కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నీ ఎక్కడివక్కడే ఆగపోయి ఉన్నాయి. ఇవి పూర్తయి ఉంటే వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు వీలుండేది.

నగరపాలక సంస్థకు ఏమైంది..?

పాలకవర్గంలో అంతర్గత విభేదాలు, లుకలుకలు.. గాడి తప్పిన పాలన

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలక సంస్థకు ఏమైంది అన్న చర్చ విస్తృతంగా నడుస్తోంది. జులైలో జరిగిన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గంలోని అంతర్గత విభేదాలు లుకలుకలు బహిర్గతమయ్యాయి. పాలక వర్గంలోని విభేదాలు ప్రత్యేకించి అవినీతి అక్రమాల వ్యవహారాలపై చర్చ సాగింది. సాధారణ సర్వసభ్య సమావేశానికి మునుపు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో సైతం కంపోస్ట్ యార్డ్ బయోమైనింగ్ అక్రమాలను ప్రధానంగా ప్రస్తావించారు. రూ. 23 కోట్ల రూపాయల టెండర్ దక్కించుకున్న నోవా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ కంపోస్ట్ యార్డు లోని కొండల్లో ఉన్న చెత్తను పూర్తిస్థాయిలో బయోమైనింగ్ చేయకుండా అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వెళ్లిందని ఇందుకు సంబంధించి బిల్లుల ప్రాసెసింగ్ కూడా జరుగుతోందని ప్రధానంగా ప్రస్తావించారు. కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో అప్పటి కమిషనర్ మేఘ స్వరూప్ సమక్షంలోనే కంపోస్ట్ యార్డ్ అవినీతి అక్రమాల చర్చ కొనసాగింది. ఇందులో ఇంజినీరింగ్ అధికారుల నిర్వాకాలు సైతం ఉన్నాయని పేర్కొనడం గమనార్హం. దీనికి తగ్గట్టుగా కంపోస్ట్ యార్డ్ టెండర్ ప్రక్రియ చరిత్రను అప్పటి సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి వివరించపోగా సభ్యులు అడ్డు తగిలారు. అవినీతి జరిగిందా.. లేదా.. అనే అంశాలకు సంబంధించి చెప్పాలని కంపోస్ట్ యార్డ్ చరిత్రను అవసరం లేదని సభ్యులు స్పష్టం చేశారు. ఇంత జరిగినా అప్పటి కమిషనర్ మేఘ స్వరూప్ బయోమైనింగ్ టెండర్ సంబంధించిన రెండు కోట్ల బిల్లును సంతకం చేసి పంపటం జరిగింది. ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే ఎగ్జామినార్ గోవింద్ ఈ బిల్లులో పలు అంశాలకు సంబంధించి అభ్యంతరాలు లేవనెత్తడంతోపాటు రోజుకు వెయ్యి టన్నుల చెత్తను బయో మైనింగ్ చేయటం, టెండర్లో పొందుపరిచిన యంత్రాల సామర్థ్యం కాగా ఇంజినీరింగ్ అధికారులు రోజుకు 2000 టన్నుల చెత్తను బయో మైనింగ్ జరిపినట్లు మెజర్మెంట్ బుక్‌లో రికార్డు చేయటాన్ని ఎగ్జామినేర్ ప్రధానంగా ఎత్తి

చూపారు. దీన్నిబట్టి చూస్తే కంపోస్ట్ యార్డ్ బయో మైనింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయన్న వాదనలకు బలం చేకూరినట్టుంది. ఈ బిల్లును ప్రాసెసింగ్ చేయడంలో ఇంజినీరింగ్ అకౌంట్ సెక్షన్ల ప్రమేయం పాత్ర ఊహించిన దానికన్నా ఎక్కువగానే ఉన్నట్లు అర్థమవుతోంది.

పాలకవర్గ సభ్యులు అవినీతి అక్రమాల పరంపరపై వివిధ సమావేశాలు సమీక్షల్లో లేవనెత్తి సమాధానం కోరుతున్న ఆ రెండు విభాగాలు మౌనమే సమాధానం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. పాలకవర్గ సభ్యుల వేదన అరణ్య రోదనగా మారుతోంది. వారు గూడు ఎలా ఉన్నా గోడు ఎలా ఉన్నా తమకు అక్కర్లేదని వారి అభిప్రాయలకు విలువ లేకుండా చేస్తూ తమ వంత క్రియాశీలక పాత్ర పోషించటంలో ఆ రెండు విభాగాలు చురుగ్గా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తగ్గట్టుగానే పాలక సభ్యుల అంతర్గత విభేదాలు లాకలుకలను ఆసరాగా చేసుకుని వివిధ విభాగాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అనే చర్చ నడుస్తోంది. దీంతో నగరపాలక సంస్థలు పాలన గాడి తప్పిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

సెంట్రల్ పార్క్ రిజర్వు స్థలం పరిరక్షణలో సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. సంవత్సరాల తరబడి సమావేశాలలో గంటల తరబడి వాదనలు వినిపిస్తూ చర్చలు సాగిస్తున్న ఒక్క ఇంచు ముందుకు కూడా స్థల పరిరక్షణ చర్యలు చేపట్టక పోవడం గమనార్హం. పారిశుద్ధ్య కార్మికులకు సరఫరా చేయాల్సిన పనిముట్ల అంశంలో సైతం కోటి రూపాయలకు పైగా అవినీతి జరిగిందన్న అంశం పై ఇంతవరకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాక్షాత్తు పాలకవర్గ సభ్యులే నగరపాలక సంస్థలోని పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గళం వినిపిస్తున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా మారిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నగరంలో అక్రమ కట్టడాలు యధేచ్ఛగా సాగిపోతుంటే వాటిని నిరోధించకుండా చేతులు ముడుచుకు కూర్చుంటున్నారన్న చర్చ నడుస్తుంది కొంతమంది ఇదే అదనుగా చేసుకుని కోట్లకు పడగలెత్తారన్న వాదనలు వినిపిస్తున్నాయి. నగరంలోని అక్రమ కట్టడాల వ్యాపారం జోరుగా సాగుతుంటే వాటిని నిరోధించాల్సిన వారే ప్రోత్సహిస్తున్నారన్న వాదనలు విన్పిస్తున్నాయి. దొంగే దొంగ అన్నట్లుగా పరిస్థితి తయారయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే నగరపాలక సంస్థలోని పాలన అధమ స్థాయికి చేరిందని చెప్పుకోవటంలో వింత ఏమీ లేదనే భావన వ్యక్తం అవుతోంది.

వాటర్ వర్క్స్ విభాగంను చూస్తే ఏడాది కాలంగా నిరంతరం మోటార్ల మరమ్మతు లీకేజీలు వెరసి నగర ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. దీనిపై ప్రధానంగా దృష్టి సారించి అనంత నగర ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోటార్ల మరమ్మతులతోనే లక్షలాది రూపాయలు మాయం అవుతున్నా వాటి పనితీరు మెరుగుపడకపోవడం విశేషం. దీనికి తోడు ఏడాదిన్నర కాలంగా రెగ్యులర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నియామకం జరగలేదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లనే ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్లుగా నియామకం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లపై అదనపు పని భారం పడుతోంది. పిఎబిఆర్ డ్యామ్‌లో మోటార్ల భవితవ్యం మరమ్మతులు చేసిన గాడిలో పడకపోవడం, ఏదో ఒక సమస్య ఉత్పన్నమవ్వటం కూడా పదేపదే జరుగుతోంది. వీటిని సరిదిద్దడానికి నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్న ఇంకా ఆచరణకు నోచుకోవడం లేదు. అధికారుల బదిలీలకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో ఇదే అదనుగా అధికార యంత్రాంగం సైతం బదిలీ మూడ్‌లోకి వెళ్లిపోయింది. వారు కోరుకునే చోటుకు వెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటూ కార్పొరేషన్ అధికారులు బిజీగా కాలం గడుపుతున్నారు. ఈ వ్యవహారం చూస్తుంటే అందరూ వెళ్లి బదిలీపై వెళ్లే వారే మరి పని చేసే వారు ఎవరో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

విద్యార్థులు సౌత్ ఇంటర్ జోన్ క్రీడల్లో రాణించాలి

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని విద్యార్థులు సౌత్ ఇంటర్ జోన్ క్రీడల్లో రాణించాలని ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, ఫిజికల్ డైరెక్టర్లు సూచించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉపకులపతి అధ్యక్షతన 15వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి, స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్ ఆచార్య హెచ్.సుదర్శన రావు, ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య హాజరయ్యారు. ఉపకులపతి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన క్రీడా వివరాలను వివరించారు. 2024-25 సంవత్సరానికి సబంధించిన వివిధ క్రీడలు, నిర్వహించాల్సిన కాలేజీలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన విషయాలను స్పోర్ట్స్ కౌన్సిల్‌కు వివరించారు. ఆల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఎక్కువ పతకాలు సాధించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. 2024-25 ఆల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు యూనివర్సిటీ అధికారులు తగిన ఆర్థిక వనరులకు అనుమతి ఇచ్చారని విశ్వవిద్యాలయ క్రీడలకు సంబంధించి వసతులు ఏర్పాటు చేయాలని విసి సూచించారు. సమావేశంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.క్రిష్ణయ్య, ఆచార్య ఎన్.దేవన్న, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, పరీక్షల విభాగం డైరెక్టర్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్, అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నరెడ్డి, పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఈ.అరుణకాంతి, కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వెంకటప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య టి.త్యాగరాజన్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య ఎస్‌కె.షంషాద్ బేగం, ఆదిశంకర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గూడూరు విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ జి.రవిచంద్ర, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ రాజంపేట విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, జెఎన్‌టియు ఎ స్పోర్ట్స్ సెక్రటరీ ఆచార్య బి.జోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్ హాలులో జరిగిన 15వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్.సుదర్శనరావు

ఆర్థిక సాయం అందిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ (ఆప్కాస్) ఉద్యోగి ఎం.నాగలక్ష్మి (డ్రైవర్ శివరామి రెడ్డి గారి భార్య) కొన్నిరోజులు క్రితం ప్రమాదవశాత్తు నీటి సంప్‌లో పడి మరణించింది. నాగలక్ష్మి మృతిపై స్పందించిన అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. డ్రైవర్ శివరామిరెడ్డికి ధైర్యం చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగలక్ష్మి సంతాప సభను వర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్ సహకారంతో యూనివర్సిటీ నూతన పరిపాలన భవనంలో నిర్వహించారు. యూనివర్సిటీ, ప్రభుత్వం నుంచి రావాల్సిన మట్టి ఖర్చులు రూ.15 వేలు రిజిస్ట్రార్ ద్వారా అందించారు. అసోసియేషన్ కృషి చేసి మొదటిసారిగా ఈఎస్ఐ నుంచి కూడా మట్టి ఖర్చులు రూ. 15వేల సహకారంతో అందజేశారు. అనంతపురం జెఎన్‌టియు ఆప్కాస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వారి కుటుంబ సభ్యులకు రూ.36,666 ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. శుక్రవారం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య చేతుల మీదుగా చెక్కును మృతురాలి భర్త శివరామిరెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు ఆప్కాస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓ.శిరీష్ రెడ్డి, సెక్రటరీ డి.వెంకట రాముడు, ట్రెజరర్ డి.రహంతుల్లా, వైస్-ప్రెసిడెంట్ ఎం.క్రిష్ణయ్య, జాయింట్-సెక్రటరీ ఎ.సాయినాథ్, కన్వీనర్ జి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎం.వెంకట రాముడు, మహ్మద్ రఫీ, ఉద్యోగులు శివకుమార్, రఘునాథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 79 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న

విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్ధేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

ఎరువులు, విత్తన డీలర్ల సంఘం ఎన్నికలు ఎప్పుడో ..!

ఏడేళ్లు గడుస్తున్నా పదవుల్లో పాత కాపులే ...

ప్రజాశక్తి -అనంతపురం

ఎరువులు విత్తనాలు పురుగు మందులు దుకాణాల సంఘంలో ఏడేళ్ళు గడుస్తున్న పాత కాపులే పదవుల్లో కొనసాగడం విమర్శలకు తావిస్తోంది. పదవుల్లో ఉన్నవారు ఏ పార్టీ అధికారం ఉంటే ఆపార్టీ నాయకులుగా చాలామని అవుతూ వారి స్వప్రయోజనాలు కోసం సంఘంల్లో పదవుల్లో కొనసాగుతున్న ట్లు ఎరువులు డీలర్లు నుంచి విమర్శలు వస్తున్నాయి. ఆఖరికి ఏడాది కి ఒకమారు కార్యవర్గ సమావేశం పెట్టిన దాఖాలాలు లేవని డీలర్లు విమర్శిస్తున్నారు. సభ్యుల సంక్షేమం గురించి గానీ వ్యవసాయం మరియు విజిలెన్స్ డిపార్ట్ మెంట్ నుంచి అనేక ఇబ్బందులను ఎరువులు, విత్తన, పురుగు మందుల డీలర్లు ఎదుర్కొంటున్నారు. సంఘం సభ్యులు సంక్షేమం గురించి పట్టించుకోకుండా పదవుల్లో పాతుకు పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 14 హోల్‌సేల్, సుమారు 900 పైగా వరకు విత్తనాలు పురుగుమందుల డీలర్లు ఉన్నారు. వ్యవసాయ శాఖకు ఈ దుకాణాలు ఆదాయ వనరులుగా మారాయి. ఏడాది ఒక మారు లైసెన్స్‌లు రెన్యూవల్ కోసం దరఖాస్తులు సమర్పిస్తున్న తరుణంలో డీలర్లను తనిఖీల పేరుతో వారి దుకాణాలు స్టాఫ్ సేల్ నోటీసులు పేరుతో భయాందోళన గురించి గురి చేస్తున్నారు. అసోసియేషన్ పదవుల్లో ఉన్న నాయకులు వ్యవసాయ అధికారులకు వసూళ్లు చేయించే వనరులుగా మారిపోయారు. జిల్లాలో ఏడాది ఖరీఫ్, రబీ కాలంలో సరైన వర్షాలు కురవక వ్యాపారాలు అంతంత మాత్రం గానే జరుగుతున్నాయి. అండర్ సెల్ లో కూడా టర్నోవర్ కోసం వ్యాపారాలు చేస్తున్నారు. మరోవైపు ఎరువులు విత్తన పురుగుమందుల కంపెనీలు వారి వ్యాపారాలు జరిగేందుకు ఓ ఫామ్, పీసీ ఇంక్లూజన్ డీలర్ల ద్వారా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీంతో ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలపై అటు వ్యవసాయ శాఖ, విజిలెన్స్ డిపార్ట్మెంట్లు తనిఖీల పేరుతో మూలిగే నక్కపై తాటికాయపడిన చందంగా కేసులు రాస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వ్యాపారాలు చేసుకుంటుంటే వ్యవసాయ శాఖ నుంచి అనేక ఒత్తిళ్ళు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు వ్యవసాయం శాఖ అధికారులకు మరియు డీలర్లకు వారధిగా పనిచేసిన నాయకులు ఏళ్ల తరబడి నాయకులుగా చాలామణి అవుతూ అటు, రాజకీయంగా, ఆర్థికంగా బలపడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల సంఘం నాయకులు సభ్యుల సమస్యలపై స్పందించాలని, నూతన సంఘం ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించాలని పలువురు డీలర్లు కోరుతున్నారు.

2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి అప్పటి మంత్రి ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది(ఫైల్‌ఫొటో)

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో కారుణ్య నియామకం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ విభాగంలో కార్పెంటర్‌గా పని చేస్తున్న బి.శ్రీనివాసులు మృతి చెందాడు. దీంతో ఆయన కుమారుడైన బి.గోవిందరాజులు ను జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి ఆచార్య ఎన్.దేవన్న ఆదేశాల మేరకు జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి గోవిందరాజులుకు కారుణ్య నియామక ఉత్తర్వు పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్లు బి.దుర్గాప్రసాద్, రంగానాయక్ పాల్గొన్నారు.

సీమ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర థామస్ మన్రో

ఆదర్శవంతమైన పాలన అందించిన బ్రిటీష్ దొర
జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైత్వారీ పద్ధతి అమలు
భారత సంస్కృతి పట్ల భక్తి గౌరవాలు
తెలుగు భాష నేర్చుకున్న మహనీయుడు

ప్రజాశక్తి - గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన స్రవంతితో కలిసిపోయి ఉదార స్వభావం చాటుకున్నారు మన్రో. 19వ శతాబ్దం తొలి దశలో నాటి రాయలు కీర్తిని మన్రో మరోసారి తలపించారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే తనువు చాలించారు మన్రో.

ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటీష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నికగన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు మన్రో.

సర్ థామస్ మన్రో
(ఫైల్ ఫొటో)

